

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 288 | పేజీలు 10 | వెల 4/- | సోమవారం 6 అక్టోబర్ 2025


## సీఎం చంద్రబాబు చేతుల మీదుగా
# నేడు స్వచ్ఛతా అవార్డులు




- 21 కేటగిరీల్లో అవార్డుల ప్రదానం
- 69 రాష్ట్ర, 1,257 జిల్లా అవార్డులు
- ఉత్తమ మున్సిపాలిటీలు, పంచాయతీలకు గుర్తింపు
- తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కార్యక్రమం
- పారిశుద్ధ్య కార్మికులకు గౌరవ వేదిక
- స్వచ్ఛ ఆసుపత్రులు, బస్టాండ్లు, రైతు బజార్లకు పురస్కారం
- గ్రీన్ అంబాసిడర్లు, స్వయం సహాయక బృందాలకు అభినందన
- సీఎం చంద్రబాబు, పవిత్రతకు పటిష్టత చూపిన వారిని సత్కరించనున్నారు

**అమరావతి, అక్టోబరు 5(ఎల్లో సింగం):**

స్వర్ణాంధ్ర– స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వచ్ఛతా అవార్డులు ప్రదానం చేయనున్నారు. స్వచ్ఛాంధ్ర లక్ష్యాల్లో ఉత్తమ పనితీరు కనపరిచిన సంస్థలు, వ్యక్తులు, ప్రభుత్వ శాఖలకు ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రేపు సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న స్వచ్ఛాంధ్ర అవార్డుల కార్యక్రమంలో భాగంగా వీటిని అందించనున్నారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ స్వచ్ఛతను పాటించటంలో అగ్రస్థానంలో ఉన్న మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీలకు అవార్డులు సీఎం చేతుల మీదుగా అందచేయనున్నారు. మొత్తం 21 కేటగిరీల్లో రాష్ట్రస్థాయిలో 69 అవార్డులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రదానం చేయనున్నారు. తజిల్లా స్థాయిలో 1,257 అవార్డులు విజేతలకు అందించనున్నారు. స్వచ్ఛ మునిసిపాలిటీలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ స్కూల్స్, స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ కార్యాలయాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్ స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమల కేటగిరీల్లో ఈ అవార్డులు ఇవ్వనున్నారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర అవార్డులకు గానూ రాష్ట్ర స్థాయిలో 6 మున్సిపాలిటీలు, 6 గ్రామ పంచాయతీలు ఎంపికయ్యాయి. మంగళగిరి –తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, తాడిపత్రి, బొబ్బిలి, పలమనేరు, ఆత్మకూరు, కుప్పం మున్సిపాలిటీలు సీఎం చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నాయి. స్వచ్ఛ గ్రామ పంచాయితీలుగా ఎంపికైన అనకాపల్లి జిల్లా చౌడువాడ, ప్రకాశం జిల్లా ఆర్ఎల్ పురం, కోనసీమలోని లోల్ల, కృష్ణా జిల్లాలోని చల్లపల్లి, కడప జిల్లాలోని చెన్నూరు, చిత్తూరు జిల్లాలోని కనమకులపల్లె సీఎం చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నాయి. స్వచ్ఛతకు పెద్దపీట వేసిన పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, స్వయం సహాయక సంఘాలకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు అవార్డులు అందించనున్నారు.

# శ్రీశైలం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్



- తిరుమల మాదిరిగా భక్తులకు సౌకర్యాల విస్తరణ
- 2 వేల హెక్టార్ల అటవీ భూమికి కేంద్రానికి విజ్ఞప్తి
- శ్రీశైల ప్రణాళికపై సీఎం సమీక్ష: పవన్ సూచనలు
- ప్రధాని మోదీతో ఆలయ అభివృద్ధిపై చర్చించనున్న సీఎం
- ఆధ్యాత్మికం, పర్యాటకం, పర్యావరణం.. సమగ్ర అభివృద్ధే లక్ష్యం
- రాష్ట్రంలో రెండో అతిపెద్ద దేవాలయంగా శ్రీశైలానికి ప్రత్యేక శ్రద్ధ
- జాతీయ రహదారులతో కనెక్టివిటీపై సీఎం దృష్టి
- శబరిమల తరహా ఫెసిలిటీలకు పవన్ ప్రణాళిక ప్రతిపాదన
- శ్రీశైలం దేవాలయ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- సమీక్షలో తన ఆలోచనల్ని పంచుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- రాష్ట్ర పర్యటనకు రానున్న ప్రధాని మోదీతో ఆలయ అభివృద్ధిపై చర్చించనున్న ముఖ్యమంత్రి

# నకిలీ మద్యంపై ఉక్కుపాదం



- ఎవరైనా కావొచ్చు.. ఉపేక్షించం : సీఎం హెచ్చరిక
- ప్రజల ప్రాణాలతో చెలగాటం చేస్తే సహించం: సీఎం
- ములకలచెరువులో నకిలీ మద్యం ఘటనపై కఠిన చర్యల ఆదేశం
- నిష్పక్షపాత దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోండి
- 10 మంది అరెస్ట్.. ప్రధాన నిందితుడు విదేశాల్లో
- రాక్ స్టార్, ఆంధ్రా వైన్స్ షాపులపై సోదాలు.. సీజ్

## కల్తీ మద్యం కుంభకోణానికి జగన్ బాధ్యత వహించాలి

- వైసీపీ హయాంలోనే నకిలీ మద్యం హోల్‌సెల్‌గా విక్రయాలు
- జగన్ పాలనలో రూ.3,500 కోట్లు.. కల్తీ మద్యం కుంభకోణం
- అసత్య ప్రచారాలతో తప్పుదారి పట్టించేందుకు జగన్ ప్రయత్నం
- నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపుతున్న చంద్రబాబు ప్రభుత్వం
- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

## అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవు

- మంత్రి నారాయణ హెచ్చరిక
- నిబంధనలు లొప్పించని నిర్మాణాలకు కూల్చివేతలు తప్పవు
- ఎల్ఆర్ఎస్, బీఆర్ఎస్ ద్వారా క్రమబద్ధీకరణకు అవకాశం
- అమృత్ పథకం ద్వారా మున్సిపాలిటీలకు భారీ నిధులు
- మౌలిక సదుపాయాలకు తొలి ప్రాధాన్యత

# శ్రీశైలం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

- తిరుమల మాదిరిగా భక్తులకు సౌకర్యాల విస్తరణ
- 2 వేల హెక్టార్ల అటవీ భూమికి కేంద్రానికి విజ్ఞప్తి
- శ్రీశైల ప్రణాళికపై సీఎం సమీక్ష: పవన్ సూచనలు
- ప్రధాని మోదీతో ఆలయ అభివృద్ధిపై చర్చించనున్న సీఎం
- ఆధ్యాత్మికం, పర్యాటకం, పర్యావరణం.. సమగ్ర అభివృద్ధే లక్ష్యం
- రాష్ట్రంలో రెండో అతిపెద్ద దేవాలయంగా శ్రీశైలానికి ప్రత్యేక శ్రద్ధ
- జాతీయ రహదారులతో కనెక్టివిటీపై సీఎం దృష్టి
- శబరిమల తరహా ఫెసిలిటీలకు పవన్ ప్రణాళిక ప్రతిపాదన
- శ్రీశైలం దేవాలయ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- సమీక్షలో తన ఆలోచనల్ని పంచుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- రాష్ట్ర పర్యటనకు రానున్న ప్రధాని మోదీతో ఆలయ అభివృద్ధిపై చర్చించనున్న ముఖ్యమంత్రి



**అమరావతి, అక్టోబరు 5(ఎల్లో సింగం) :** శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవస్థానాన్ని సమగ్రమైన మాస్టర్ ప్లాన్ తో దివ్య క్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు. ఏటా లక్షల సంఖ్యలో భక్తులు వస్తున్నందున వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించే ప్రణాళికలపై దేవాదాయ, అటవీశాఖ అధికారులతో సీఎం చర్చించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో శ్రీశైలం దేవాలయ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, దేవాదాయశాఖ, అటవీ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. జ్యోతిర్లింగం, శక్తి పీఠం రెండూ కలిగిన దివ్య క్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీశైలం ఆలయ సమగ్రాభివృద్ధి పై సీఎం చర్చించారు. తిరుమల తరహాలోనే శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ సహా దేశవ్యాప్తంగా వేర్వేరు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఈ క్షేత్రానికి వస్తున్న నేపథ్యంలో రద్దీకి తగ్గట్టు వారికి సౌకర్యాలు కల్పించాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. దేవాలయ అభివృద్ధి కోసం 2 వేల హెక్టార్ల అటవీ భూమిని దేవాదాయశాఖకు కేటాయించేలా కేంద్ర అటవీ మంత్రిత్వశాఖకు విజ్ఞప్తి చేయాలని నిర్ణయించారు. అలాగే ఈ నెల 16 తేదీన ప్రధాని మోదీ శ్రీశైల మల్లిఖార్జున స్వామిని దర్శించు కొనేందుకు శ్రీశైలం రానున్న దృష్ట్యా ఆయనతో ఆలయ అభివృద్ధిపై చర్చించాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. శ్రీశైల క్షేత్రానికి జాతీయ రహదారులను సైతం అనుసంధానించేలా ప్రణాళికలు చేయాలని సీఎం సూచించారు. డోర్నాల, సుండిపెంట, ఈగలపెంట తదితర ప్రాంతాల సమీపంలో ఉన్న జాతీయ రహదారులను దేవాలయానికి కనెక్టు చేసేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆధ్యాత్మికంగా పర్యాటక ప్రాంతంగా, పర్యావరణ పరంగా శ్రీశైలాన్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందిస్తూ భక్తుల సంఖ్య ఏటేటా పెరుగుతున్న కారణంగా ఆలయ సమగ్ర అభివృద్ధికి సత్వర చర్యలు అవసరమని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున భక్తులు వస్తున్న నేపథ్యంలో సౌకర్యాలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న శబరిమల లాంటి దేవాలయాల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను అధ్యయనం చేసి శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేద్దామని డిప్యూటీ సీఎం ప్రతిపాదించారు.

### రాష్ట్రంలో రెండో అతిపెద్ద దేవాలయంగా శ్రీశైలం అభివృద్ధి

రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలన్నీ అటవీ, గిరులపైనే ఉన్నాయని వారసత్వంగా వచ్చిన ఈ ఆలయాలను అభివృద్ధి చేసుకోవాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తిరుమల తర్వాత అతిపెద్ద ఆలయంగా శ్రీశైలం అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా భక్తులకు విస్తృతమైన సౌకర్యాలను కల్పించాల్సి ఉందని అన్నారు. ప్రస్తుతం శ్రీశైలంలో సరైన పార్కింగ్ సదుపాయాలు కూడా లేవని అన్నారు. భూమి అందుబాటులో లేకపోతే పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు సరైన సౌకర్యాలను కల్పించలేమని.. ఈ నేపథ్యంలో అధికారుల బృందం ఢిల్లీ వెళ్లి అటవీ మంత్రిత్వశాఖకు ఈ అంశాలను వివరించాలని సూచించారు. ఆయా ఆలయాల పరిసర ప్రాంతాల్లో ఉన్న అటవీ ప్రాంతాలను కూడా రాష్ట్రప్రభుత్వం సంరక్షిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. పచ్చదనం పెంపు, అటవీ ప్రాంతాల అభివృద్ధిపై ఇప్పటికే కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సమాన స్థాయిలో చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శ్రీశైలం పులుల అభయారణ్యంలో పులుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని దీనికి ఓ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం అటవీశాఖ అధికారులను ఆదేశించారు.

# నకిలీ మద్యంపై ఉక్కుపాదం

## ఎవరైనా కావొచ్చు.. ఉపేక్షించం : సీఎం చంద్రబాబు హెచ్చరిక

- ప్రజల ప్రాణాలతో చెలగాటం చేస్తే సహించం: సీఎం
- ములకలచెరువులో నకిలీ మద్యం ఘటనపై కఠిన చర్యల ఆదేశం
- నిష్పక్షపాత దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోండి
- 10 మంది అరెస్ట్.. ప్రధాన నిందితుడు విదేశాల్లో
- రాక్ స్టార్, ఆంధ్రా వైన్స్ షాపులపై సోదాలు.. సీజ్



**అమరావతి, అక్టోబరు 5(ఎల్లో సింగం):** రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, ప్రజల ప్రాణాలకు చేటు చేసే నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశించారు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువులో నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు. నకిలీ మద్యం వ్యవహారంపై ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్‌తో ఆదివారం క్యాంపు కార్యాలయంలో సీఎం సమీక్షించారు. ఇందులో భాగంగా ములకలచెరువు నకిలీ మద్యం వ్యవహారంపై అధికారులు సీఎంకి వివరాలు తెలిపారు. ములకలచెరువులో జరిపిన ఎక్సైజ్ శాఖ తనిఖీల్లో ముందుగా కొందరు వ్యక్తులు నకిలీ మద్యం బాటిళ్లతో పట్టుబడ్డారని..., వారిని విచారించి సేకరించిన సమాచారం అధారంగా ములకలచెరువు గ్రామంలో సోదాలు నిర్వహించామని అధికారులు సీఎంకు వివరించారు. ములకలచెరువు సమీపంలోని కదిరినత్తునికోట గ్రామంలో నిర్వహించిన తనిఖీల్లో నకిలీ మద్యం తయారీ కేంద్రం బయటపడిందని అధికారులు సీఎంకు తెలియజేశారు. నకిలీ మద్యం తయారు చేస్తున్న 14 మందిని గుర్తించి 10 మందిని అరెస్టు చేశామని అధికారులు తెలిపారు. అలాగే, ఫేక్ లేబుల్స్, వివిధ బ్రాండ్ల నకిలీ మద్యం బాటిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఎ1గా అద్దేపల్లి జనార్ధన్ రావు అనే వ్యక్తిని గుర్తించామని అతనికి విజయవాడలో ఒక బార్ లైసెన్సు ఉందని ముఖ్యమంత్రికి తెలిపారు. నకిలీ మద్యం దందాకు ములకలచెరువుకు వచ్చాడని తెలిపారు. ఇక్కడ తయారైన మద్యాన్ని పెద్దతిప్పసముద్రంలోని ఆంధ్రా వైన్స్, ములకలచెరువులోని రాక్ స్టార్ వైన్స్‌లో విక్రయించినట్టు తెలిపారు. ఈ నకిలీ మద్యం తయారీలో ఇతనే ప్రధాన నిందితుడని, తమిళనాడుకు చెందిన నలుగురు వ్యక్తులను, ఒడిశాకు చెందిన వారిని కూడా నియమించుకున్నాడని తెలిపారు. నకిలీ మద్యం సరఫరాకు ఓ డ్రైవర్‌ను కూడా నియమించుకున్నట్టు వివరించారు. అద్దేపల్లి జనార్ధన్ రావు సూచనల మేరకు నకిలీ మద్యం తయారు చేస్తున్న అంశాన్ని మిగతా నిందితులు అంగీకరించారని సీఎంకు తెలియజేశారు. నకిలీ మద్యాన్ని విక్రయించిన రాక్ స్టార్ లైసెన్స్ టి రాజేష్ అనే వ్యక్తి పేరిట ఉందని, రాజేష్‌కు సంబంధించిన వాహనంలోనే నకిలీ మద్యం రవాణా చేస్తుంటే తాము పట్టుకున్నట్టు తెలిపారు. రెండు వైన్ షాపులపైన సోదాలు నిర్వహించి, సీజ్ చేశామని తెలిపారు. ప్రధాన నిందితుడు జనార్ధన్ రావు ప్రస్తుతం విదేశాల్లో ఉన్నట్టు గుర్తించామని అధికారులు వివరించారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నామని ఎక్సైజ్ అధికారులు సీఎంకు తెలిపారు. స్థానిక నాయకుడు జయచంద్రారెడ్డి పాత్రపై కూడా సమగ్ర విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఒక ప్రణాళికతో అద్దేపల్లి జనార్ధన్ రావు ఏర్పాటు చేసిన ఈ లిక్కర్ తయారీ కేంద్రానికి కొందరు స్థానికుల సహకారం కూడా ఉన్నట్టు గుర్తించామని అధికారులు వివరించారు. ఏ1 జనార్ధన్ రావు, ఏ2 కొట్టూరాజు, ఏ5 పి రాజేష్, ఏ12 కె శ్రీనివాసరావులును అరెస్టు చేయాల్సి ఉందని అధికారులు వివరించారు. ఆర్ధిక లావాదేవీలతో పాటు నకిలీ మద్యాన్ని ఎక్కడెక్కడకు సరఫరా చేశారన్న అంశాన్ని లోతుగా దర్యాప్తు చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ దీనిపై అన్ని కోణాల్లో విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిందితులు ఎంతటి వారైనా వదలొద్దని సీఎం స్పష్టం చేశారు.

# అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవు

- నిబంధనలు లొప్పించని నిర్మాణాలకు కూల్చివేతలు తప్పవు
- ఎల్ఆర్ఎస్, బీఆర్ఎస్ ద్వారా క్రమబద్ధీకరణకు అవకాశం
- అమృత్ పథకం ద్వారా మున్సిపాలిటీలకు భారీ నిధులు
- మౌలిక సదుపాయాలకు తొలి ప్రాధాన్యత
- మంత్రి నారాయణ హెచ్చరిక



**గూడూరు, అక్టోబర్ 5(ఎల్లో సింగం):** ఎల్ఆర్ఎస్, బీఆర్ఎస్ ద్వారా లేఔట్ల క్రమబద్ధీకరణకోసం కూటమి ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని, దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ. ఇకపై అక్రమ లేఔట్లు వేసినా, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టినా కూల్చివేతలు తప్పవని హెచ్చరించారు. ఒక్క కావలి పట్టణంలోనే 83 శాతం డీవియేషన్స్ ఉన్నాయని చెప్పారు. గూడూరులో మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమీక్షలో ఆయన పాల్గొన్నారు. సూళ్లూరుపేట, నాయుడుపేట, వెంకటగిరి, గూడూరు మున్సిపల్ అధికారులతో.. గూడూరులోని మున్సిపల్ కార్యాలయంలో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సరఫరా, వీధిలైట్ల సమస్యలపై అధికారులతో చర్చించారు. ప్రజలకు అత్యవసరమైన పనులకు తొలి ప్రాధాన్యత ఇచ్చి, వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులు కేటాయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. గూడూరు మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశానికి హాజరైన మంత్రి నారాయణకు గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఇతర అధికారులు స్వాగతం పలికారు. తమ ప్రాంతంలోని మున్సిపాల్టీల సమస్యలను వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారంపై తక్షణమే స్పందించిన మంత్రికి ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. గూడూరు, సూళ్లూరుపేట, నాయుడుపేట, వెంకటగిరికి నిధులు.. గతప్రభుత్వ నిర్వాకం వల్ల అమృత్ స్కీమ్ మరుగున పడిపోయిందని అన్నారు మంత్రి నారాయణ. వారి వల్లే రూ.8500 కోట్లు వెనక్కి వెళ్లిపోయాయని తెలిపారు. సీఎం చంద్రబాబు చొరవతో తిరిగి ఆ స్కీమ్ ని ప్రారంభిస్తున్నట్టు వెల్లడించారు. రెండేళ్లలో రాష్ట్రంలో డ్రైన్లు, మంచినీటి సమస్య లేకుండా చేయాలని సీఎం ఆదేశించారని వివరించారు. మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారానికి గూడూరుకు రూ.73 కోట్లు, సూళ్లూరుపేటకు రూ.173 కోట్లు, నాయుడుపేటకు రూ.218 కోట్లు, వెంకటగిరికి రూ.120 కోట్లు అమృత్ పథకం ద్వారా కేటాయించామన్నారు. వారం రోజుల్లో టెండర్లు పిలిచి పనులు మొదలు పెడతామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో కచ్చా డ్రైన్ల నిర్మాణం పూర్తి చేసేందుకు రూ. 28 వేల కోట్లు వ్యయం అవుతుందని, మూడు విడతల్లో ఆ పనులు పూర్తి చేస్తామని చెప్పారు. డ్రెయిన్ల నిర్మాణం కోసం గూడూరుకి రూ.28 కోట్లు, నాయుడుపేటకి రూ.18 కోట్లు, వెంకటగిరికి రూ. 16 కోట్లు, సూళ్లూరుపేటకు రూ.16 కోట్లు కేటాయించామని చెప్పారు. రోడ్ల నిర్మాణం 100 శాతం పూర్తి చేస్తామన్నారు. ఈ సమీక్షలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు కురుకొండ్ల రామకృష్ణ, పాశిం సునీల్ కుమార్, నెలవల విజయశ్రీ, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, టీడీపీ సీనియర్ నేత శీలం కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు,హెల్త్ ఆఫీసర్లు, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## పిల్లల సంరక్షణలో నిర్లక్ష్యంపై సీఎం చంద్రబాబు ఆగ్రహం

**అమరావతి, అక్టోబర్ 5(ఎల్లో సింగం):** అనంతపురం శిశుగృహంలో పసికందు మృతి, కురుపాం బాలికల అస్వస్థత ఘటనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణితో మాట్లాడిన సీఎం, పూర్తి వివరాలు తెలుసుకున్నారు. శిశుగృహంలో ఆయాల మధ్య తలెత్తిన వివాదంతో పసికందుకు పాలు ఇవ్వకపోవడంతో మరణించినట్టు సమాచారం.

మరోవైపు, కురుపాం గిరిజన బాలికల గృహ పాఠశాలలో పదుల సంఖ్యలో విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. ఈ రెండు ఘటనలపై నిష్పక్షపాత విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. "పిల్లల సంరక్షణలో నిర్లక్ష్యం ఉపేక్షించం," అని ఆయన హెచ్చరించారు. ఘటనలపై నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బాధిత విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకునేందుకు మంత్రి సంధ్యారాణి, ఉన్నతాధికారులు ఆసుపత్రులు సందర్శించనున్నారు.

# కల్తీ మద్యం కుంభకోణానికి జగన్ బాధ్యత వహించాలి

- వైసీపీ హయాంలోనే నకిలీ మద్యం హోల్‌సెల్‌గా విక్రయాలు
- జగన్ పాలనలో రూ.3,500 కోట్లు.. కల్తీ మద్యం కుంభకోణం
- కల్తీ మద్యం వ్యాపారులకు పదవులు.. ప్రజలకు విషం
- టీడీపీ ప్రభుత్వం అక్రమాలకు అంతం చెబుతోంది
- అసత్య ప్రచారాలతో తప్పుదారి పట్టించేందుకు జగన్ ప్రయత్నం
- నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోస్తున్న చంద్రబాబు ప్రభుత్వం
- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**సర్వేపల్లి, అక్టోబర్ 5 (ఎల్లో సింగం):** కల్తీ మద్యంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం ముదురుతోంది. మద్యం విషయంలో జగన్ మోహన్ రెడ్డి మాట్లాడటం అత్యంత విడ్డూరంగా ఉందని టీడీపీ సీనియర్ నేత, సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ పాలనలో జరిగిన కల్తీ మద్యం మాఫియా హోల్‌సేల్ వ్యాపారానికి జగనే కారకుడిగా ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ డిపోలు, మద్యం దుకాణాల ద్వారా ప్రజల నెత్తిన కల్తీ మద్యం పోసిన ఘనత ఆయనదేనని ఆరోపించారు. డిస్టిలరీలు బలవంతంగా గుంజుకుని, అవే కేంద్రాలుగా మార్చి ప్రమాదకర మద్యం తయారీకి శ్రీకారం చుట్టారన్నారు. ఈ మద్యం తాగి వేలాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని, లక్షలాది మంది అనారోగ్యానికి గురయ్యారని తెలిపారు.

అన్నమయ్య జిల్లాలో ఇటీవల ఎక్సైజ్ అధికారులు కల్తీ మద్యం తయారీ కేంద్రంపై దాడి చేసి మద్యం డంప్‌ను సీజ్ చేయగా, సీఎం చంద్రబాబు నాయుడే ఇలాంటి అక్రమాలకు చరమగీతం పాడుతున్నారని అన్నారు. అయితే, దీనిపై జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని సోమిరెడ్డి పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడినవారిని పదవులకు తీసుకొచ్చిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదే అని, గతంలో సర్వేపల్లి, కావలి నియోజకవర్గాల్లో కల్తీ మద్యం డంప్ చేసి వందల మందిని బలి తీసుకున్న ఘాతుక ఘట్టాలను గుర్తు చేశారు. అప్పట్లో కేసులు నమోదు అయినప్పటికీ, ఆ నిందితులను ప్రోత్సహించిన ఘనత కూడా జగన్కే దక్కుతుందని ఆరోపించారు.

కల్తీ మద్యంపై ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటే విమర్శలు చేయడం, తీసుకోకపోతేనూ విమర్శించడమే జగన్ స్టైల్‌గా అభివర్ణించారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అక్రమాలకు ఏమాత్రం తావు ఇవ్వదని స్పష్టం చేశారు. మద్యం మాఫియాతో చేతులు కలిపి రాష్ట్రాన్ని నాశనం చేసిన నేతలకు మాట్లాడే హక్కే లేదని వ్యాఖ్యానించారు. రూ.3,500 కోట్ల మద్యం కుంభకోణం దేశంలోనే సంచలనంగా నిలిచిందని, ప్రజల ఓట్లతో గెలిచి అధికారంలోకి వచ్చిన పార్టీ, చివరికి అదే ప్రజలను కల్తీ మద్యం పోసి చంపిన విధానం ఏకంగా వైసీపీ చరిత్రగా మిగిలిపోయిందని మండిపడ్డారు.

# ధర్మరుం ధ్వనితో దేవరగట్టు దద్దరిల్లింది!

- 4 జరికల వద్ద ఇనుప గొలుసు తెంపిన గొరవయ్య గాదిలింగ
- గొరవయ్యల ఆటలతో ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో నిండింది
- మాలమల్లేశ్వర స్వామికి ఘనంగా ప్రత్యేక పూజలు
- వేలాది భక్తుల మధ్య ఘనంగా బన్నీ ఉత్సవాలు
- పోలీస్ బందోబస్తుతో శాంతియుతంగా ముగిసిన ఉత్సవాలు







**హొళ గుంద అక్టోబరు 5(ఎల్లో సింగం):** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి దసరా బన్నిఉత్స వాల్లో భాగంగా ఆదివారం ఉదయం సింహాసన దేవాలయంలో కొలువైన శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఉత్సవమూర్తులకు పురోపి పురోహితులు రవిశాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింహాసన దేవాలయానికి ఇనుప గొలుసును కట్టి పూజలు నిర్వహించారు. గొరవయ్య గాదిలింగ దుర్రుగోబరాక్ అంటూ ఇనుపగొలుసును 4జరికలకు తెంపాడు. అంతకుముందు ఆంధ్రా, కర్ణాటక రాష్ట్రాల నుండి వేలాది మంది గొరవయ్యలు పెద్దసంఖ్యలో తరలివచ్చి పిల్లనగ్రోవి ఊదుతూ,గిన్నెలో పాలు తాగుతూ, కొరడాలతో కొట్టుకుంటూ వివిద భంగిమల్లో వారు చేసిన నృత్యాలు, విన్యాసాలతో దేవరగట్టు సాంగణం ఢమరుకనాదంతో దద్దరిల్లింది. అనంతరం దేవదాసినుల క్రీడోత్సవం, వసంతోత్సవం కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యులు తిమ్మప్ప, మల్లన్నగౌడ్, డెక్యానాయక్ ఆధ్వర్యంలో వైభవంగా జరిపించారు. గొలుసు తెంపే కార్యక్రమానికి వేలసంఖ్యలో భక్తులు ఉదయం నుండే తమ పిల్లాపాపలతో దేవరగట్టుకు చేరుకొని స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సెప్టెంబర్ 27వ తేదీ నుండి ప్రారంభమైన శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలు, కంకణ విసర్జణ కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిశాయి. సోమవారం శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఉత్సవ మూర్తులు నెరణికి గ్రామం చేరడంతో బన్ని ఉత్సవాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య, ఆలూరు సిఐ శివ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు దిలీప్ కుమార్ బాలనరసింహులు, వెంకటనరసింహులు, చందలు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తాదులకు ఆలయ నిర్వాహకులు అన్ని వసతులు కల్పించారు. ఉత్సవాల సందర్భంగా దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో అదంగా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాస్త ఓపిక పడితే అన్ని పనులు పూర్తి చేస్తాం

- నెల్లూరు 48వ డివిజన్లో రూ.40 లక్షలతో ఆధునికరించిన ఏపీజే అబ్దుల్ కలాం పార్క్
- పార్కును లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ
- మంత్రికి ఘన స్వాగతం పలికిన స్థానికులు, చిన్నారులు, టిడిపి శ్రేణులు
- నెల్లూరు సిటీలో రోజుకు మూడు లక్షల లీటర్ల తాగునీటిని సరఫరా చేయడమే లక్ష్యం
- మల్లప్ప రామిరెడ్డి ఉయ్యాల కాలవల రివిట్మెంట్ పనులు చేపడుతాం
- దోమలు లేని నెల్లూరు నగరంగా తీర్చిదిద్దడమే ధ్యేయం
- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ

నెల్లూరు ఎల్లో సింగం

నెల్లూరు 48 వ డివిజన్ లో రూ.40 లక్షలతో ఆధునీకరించిన ఏపీజే అబ్దుల్ కలాం పార్కును రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా డివిజన్ విచ్చేసిన మంత్రికి మేళతాళాలతో స్థానికులు, టిడిపి శ్రేణులు ఘనస్వాగతం పలికారు. మంత్రికి స్వాగతం పలుకుతూ చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం అందరి సమక్షంలో మంత్రి లాంఛనంగా పార్కును ప్రారంభించారు. దీంతో పార్కులో జాతర వాతావరణం నెలకొంది. కాసేపు మంత్రి నారాయణ పిల్లలతో ఆటలాడించి, చాక్లెట్లు పంచి సరదాగా గడిపారు. అన్ని హంగులతో ఆహ్లాదభరితంగా పార్కును తీర్చిదిద్దిన మంత్రికి చిన్నారులతో పాటు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు. తదనంతరం 48 వ డివిజన్ విరాట్ నగర్, 49 డివిజన్ సుబ్బారెడ్డి స్ట్రీట్ లో ఏర్పాటు చేసిన మూడు ఎన్టీఆర్ సుజల సురక్ష తాగునీటి ప్లాంట్లను మంత్రి నారాయణ ప్రారంభించారు. ఆయా ప్రాంతవాసులు మంత్రి నారాయణకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్వాకంతో పార్కులు, మంచినీటి పథకాలు నిర్వీర్యం అయ్యాయని మండిపడ్డారు. అయితే స్థానికుల కోరిక మేరకు అబ్దుల్ కలాం పార్కును ఆధునీకరించి ప్రారంభించామన్నారు. పార్కు ప్రారంభం సందర్భంగా పిల్లల సంతోషం చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో ఆరులక్షల లీటర్ల మినరల్ వాటర్ సరఫరా చేసేందుకు ఎన్టీఆర్ సుజల సురక్ష పథకాన్ని 2014 లో ప్రారంభించామన్నారు. రెండున్నర కోటితో పనులు కూడా చేసామని తెలిపారు. అయితే మా పై కోపంతో ఆ పథకాన్ని గత పాలకులు అటకెక్కించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరిగి పార్కులు ,వాటర్ ప్లాంట్ల పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. 20 వాటర్ ప్లాంట్లను ఇప్పటికే పూర్తి చేసామని, మరో రెండు నెలల్లో మరో 40 ప్లాంట్లు పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రెండు రూపాయలకే 20 లీటర్ల మంచినీటిని అందిస్తామన్నారు. నెల్లూరు సిటీలో రోజుకి 3 లక్షల లీటర్ల మినరల్ వాటర్ సరఫరా చేయటమే లక్ష్యం అని తెలిపారు. ఓపిక పడితే అన్ని పనులు పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. మల్లప్ప, రామిరెడ్డి, ఉయ్యాల కాలువల రివిట్ మెంట్ పనులు చేపడతామన్నారు. అభివృద్ధిపనులకు కాలువల ఆక్రమణదారులు సహకరించాలని కోరారు. నెల్లూరును దోమలు లేని నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రజల సహకారంతో ప్రభుత్వ ప్రోత్సాహంతో నెల్లూరు ను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని మంత్రి నారాయణ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్.. డిప్యూటీ మేయర్ తాహసీన్ ఇంతియాజ్ ,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావు,రాష్ట్ర వెర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిరా శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తల్లాపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి,సిటీ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కపిరా రేవతి..48వ డివిజన్ అధ్యక్షులు వేలూరు పెంచల బాబు ,కో క్లస్టర్ ఇంచార్జ్ షేక్ జాఫర్ ,డివిజన్ ఇంచార్జ్ శ్రీమతి వేలూరు కీర్తి ,కాంట్రాక్టర్ కయ్యాల గోపి ,బూత్ కన్వీనర్ పోలిచర్ల సీనయ్య కృష్ణమనేని, నవీన్ పొన్నేరు,సురేష్,49వ డివిజన్ ప్రెసెండిట్ ప్రసాద్,ఖాదర్ బాషా,టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు..





# మైపాడు రోడ్ లోని చేపల మార్కెట్ కు పూర్వ వైభవం

- చేపల మార్కెట్ ను పునః ప్రారంభించిన రాష్ట్ర మంత్రి నారాయణ
- తమ కల సాకారం చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన వ్యాపారస్తులు
- మంత్రి నారాయణ కు ఘన స్వాగతం పలికిన టిడిపి శ్రేణులు, స్థానిక ప్రజలు
- రూ. 20 లక్షలతో చేపల మార్కెట్లో అన్ని సౌకర్యాలు
- త్వరలో స్మార్ట్ స్ట్రీట్ లో 120 షాపులు ప్రారంభోత్సవానికి సిద్ధం
- 9వ డివిజన్ లో 19 ఎకరాల్లో దేశంలోనే బెస్ట్ మార్కెట్ ఏర్పాటు
- అప్పులు కడుతూనే అభివృద్ధి చేస్తున్నామన్న రాష్ట్ర మంత్రి నారాయణ

నెల్లూరు ఎల్లో సింగం

నెల్లూరు నగరంలోని మూడవ డివిజన్ వేణుగోపాల్ నగర్, మైపాడు రోడ్డులో 20 లక్షలతో ఆధునీకరించిన చేపల మార్కెట్ ను రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ పునః ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రికి స్థానిక టిడిపి నేతలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. తమ కల సాకారం చేసిన మంత్రికి వ్యాపారులు కృతజ్ఞతలు తెలియజేశారు. కాసేపు వ్యాపారులతో మంత్రి నారాయణ ముచ్చటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ మార్కెట్ లలో పరిస్థితి అధ్వాన్నంగా ఉండేదన్నారు. గతంలో ఎవరూ పట్టించుకోలేదని తమ దృష్టికి వ్యాపారులు తీసుకొచ్చారన్నారు. వారి ఇబ్బందులు చూసి చేపల మార్కెట్ కు రూ.20 లక్షలు వెచ్చించి అన్ని సౌకర్యాలతో ఆధునీకరించామన్నారు. దీంతో వ్యాపారుల ఆనందానికి అవధుల్లేవని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. సేవ చేస్తేనే ప్రజలే గుర్తిస్తారని తెలిపారు. స్మార్ట్ స్ట్రీట్ లో 120 షాపులు కూడా సిద్ధం అయ్యాయన్నారు. త్వరలోనే సీఎం వర్చువల్ గా ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. 9 వ డివిజన్ లో 19 ఎకరాల్లో దేశంలోకి బెస్ట్ మార్కెట్ నూ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమాన్ని కొనసాగిస్తున్నామన్నారు. అప్పులు కడుతూనే అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు అపార అనుభవంతో రాష్ట్రానికి మళ్ళీ మంచిరోజులు వస్తున్నాయన్నారు. నిన్న ఒక్కరోజే 2 ,90 ,000 మంది ఆటో డ్రైవర్లకు రూ.15000 చొప్పున అకౌంట్స్ లో జమ చేయడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు...అనంతరం నెల్లూరు స్మార్ట్ స్ట్రీట్ వద్ద జరుగుతున్న పనులను మంత్రి నారాయణ ఆకస్మికంగా పరిశీలించారు..ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు..ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ,మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి,నగర అధ్యక్షుడు మామిడాల మధు,3వడివిజన్ మాజీ అధ్యక్షుడు శివాలయం చైర్మన్ కోవి రావణయ్య ,అధ్యక్షురాలు కోమరి విజయమ్మ ,వైస్ ప్రెసిడెంట్ కాకర్ల గోవర్ధన్,యూనిట్ ఇంచార్జెస్ శ్రీ లక్ష్మి, కృష్ణ ,తులసి, వాసు బూత్ కన్వీనర్స్ బుజ్జయ్య,చెన్నయ్య, శోభ, నాగలక్ష్మి, కవిత,సుదీర్, వెంకటరమణయ్య.. టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..





# నారావారిపల్లెలో సీఎం పర్యటనకు విస్తృత భద్రతా ఏర్పాట్లు

**- కీ. శే నారా రామ్మూర్తి నాయుడు స్మారక ఘాట్ వద్ద ఏర్పాటు.**

**- సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పి ఎల్ సుబ్బరాయుడు, జెసి శుభం బన్సల్, అధికారులు.**

చంద్రగిరి ఎల్లో సింగం

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం, నారావారిపల్లెలో 7వ తేదీ మాజీ ఎమ్మెల్యే, తమ్ముడు కీ.శే. నారా రామ్మూర్తి నాయుడు 11వ నెలలో నిర్వహించే సంవత్సరికం ( గుడ్డలు పెట్టే కార్యక్రమం ) కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా నారావారిపల్లెకి రానున్నారు. ఆదివారం నారావారిపల్లెలో సీఎం పర్యటనకు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఆర్డీవో రామ్మోహన్, పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా నారావారిపల్లికి రానుండడం అన్నీ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందిని ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశించారు. భద్రత ఏర్పాట్లు ఎలాంటి లోపం ఏర్పడరాదని, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేద్దామని కోరారు. ఎ.రంగంపేట హై స్కూల్ వెనుక భాగంలో ఏర్పాటు చేస్తున్న హెలిపాడ్ ను సీఎం సెక్యూరిటీ ఆఫీసర్లతో కలిసి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, అడిషనల్ ఎస్పీలు, ఇంటెలిజెన్స్ అధికారులతో కలిసి పరిశీలించారు. స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడు ఘాట్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. నారావారిపల్లి గ్రామానికి వచ్చే ముఖ్య అతిథులు, ప్రజాప్రతినిధులు, అభిమానులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా, పార్కింగ్ స్థలాలను ఏర్పాటు లను పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి లు రవిమనోహర్ ఆచారి (శాంతి భద్రతలు) నాగభూషణ రావ్ (క్రైమ్), వెంకటరాముడు(ఇంటిలిజెన్స్) శ్రీనివాస రావ్. (సాయుద దళం) డిస్పి లు వెంకట నారాయణ, డి.ఎస్.పి .ప్రసాదరావ్ (చంద్రగిరి) సీఎం సక్యూరిటీ అధికారులు, ,ఇంటెలిజెన్స్,ఆర్అండ్బీ, మున్సిపల్, ఫైర్, హెల్త్, ఎలక్ట్రిసిటీ, రవాణా శాఖల అధికారులు తదితరులు. పాల్గొన్నారు



# తవణంపల్లిలో ఘనంగా ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం

**-ఎంఎల్ఏ మురళీమోహన్ చేతుల మీదుగా సన్మానాలు**

**-ఉపాధ్యాయుల సేవలకు కృతజ్ఞతగా గుర్తింపు**

తవణంపల్లి :ఎల్లో సింగం

తవణంపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు తవణంపల్లి మండలం విద్యాశాఖ అధికారి హేమలత, అలాగే ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తవణంపల్లి మండల ఉపాధ్యాయులు బృందం ఏర్పాటుచేసిన ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గొనడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే తో పాటు ప్రజా ప్రతినిధులు, అలాగే ఉపాధ్యాయులు కలిసి జ్యోతి ప్రజ్వలనతో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మొదటగా ఎంఈఓ హేమలత మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ వృత్తికి న్యాయం చేస్తూ ఎప్పుడు విద్యార్థుల క్షేమం కోరుకుంటారని, వారి విజయాలను చూసి సంతోష పడుతూ, సమాజం గుర్తించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో ప్రముఖ పాత్ర పోషిస్తారని, అన్ని రంగాల్లో ఉపాధ్యాయ వృత్తి సమాజానికి వెన్నెముక లాంటిదని తెలియజేశారు. అనంతరం రిటైర్డ్ ఉపాధ్యాయులు మునస్వామి నాయుడు మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి చేపట్టి 37 సంవత్సరాల సర్వీసులో విద్యార్థులకు జ్ఞానాన్ని అందించే విషయంలో వెనకడుగు వేయలేదని, వారిని తీర్చి దిద్దడంలో ప్రముఖ పాత్ర పోషించానని, మండలంలో వృత్తిలో కొనసాగేంతేవరకు ఉపాధ్యాయుల బృందం, ప్రజా ప్రతినిధులు, అందరి ఆదర అభిమానం పొందానని, ఈ ఏడాది ఏప్రిల్ నెలలో పదవి విరమణ అనంతరం ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా సన్మానం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా అక్టోబర్ 5న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటామని, విశిష్టమైన పండితుడైన సర్వేపల్లి రాధాకృష్ణన్ గుర్తు చేసుకుంటూ మన జీవితంలో ఉన్నత స్థానం గురువులకు కేటాయిస్తామని, మనల్ని విద్యార్థి దశలో జ్ఞానవంతులు గా తీర్చి దిద్దడంలో గురువు యొక్క కృషి వెలకట్టలేనిదని, అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం గొప్ప విషయమని తెలియజేశారు. అనంతరం, 'స్టేటస్ ఆఫ్ ది టీచర్స్' పత్రాన్ని ఆమోదించింద ని, అక్టోబర్ 5న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించి, సదరు సిఫార్సుల అమలు ప్రతి ఏటా సమీక్షించాలని నిర్ణయించింది. 1994 నుండి క్రమం తప్పకుండా ఈ దినోత్సవాన్ని 100 కి పైగా వివిధ దేశాల్లో నిర్వహిస్తున్నారని, తెలిపారు. అనంతరం ఇందుకు అనుగుణంగా పాలకవర్గాలు ఉపాధ్యాయ సిబ్బందిని గౌరవించాలని, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం బోధనలో ఒక భాగం



మాత్రమేనని గుర్తించి, ప్రత్యక్ష బోధన ద్వారానే ఉపాధ్యాయ సిబ్బందికి విద్యార్థులకు మధ్య సహజ సంబంధం ఏర్పడుతుందని, ఉపాధ్యాయులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని విద్యలో జ్ఞానాన్ని పొంది ఉన్నత జీవిత లక్ష్యాలను చేరుకొని రాష్ట్రానికి దేశానికి సమాజ అభివృద్ధికి తోడ్పడతారని, తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఎంఈఓ హేమలత 1, మోహన్ రెడ్డి 2, ను ఉత్తమ ఉపాధ్యాయులుగా వారిని సత్కరించారు, అలాగే మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటేశ్వర చౌదరి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ నాయుడు, మాజీ అధ్యక్షులు గాలి దిలీప్, మహిళా అధ్యక్షురాలు పుణ్య సముద్రం చిట్టెమ్మ, విశ్రాంత ఎంఈఓ త్యాగరాజు రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రవీణ్ కుమార్, రంజిత్ రెడ్డి, గోపి, రఘు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని జర్నలిస్టులకు డిసెంబర్ లోపు అక్రిడిటేషన్స్ మంజూరు చేయాలి

## - ఏపిఎంఎఫ్ ప్రధానకార్యదర్శి ఢిల్లీబాబు రెడ్డి

విజయవాడ,ఎల్లో సింగం

రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ డిసెంబర్ నెలలోపు నూతన అక్రిడేషన్లు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిల్లీబాబు రెడ్డి కోరారు. ఏపిఎంఎఫ్ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం ఆదివారం విజయవాడ పటమటలోని ఏపిఎంఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఫెడరేషన్ సమన్వయకర్త బి. సతీష్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఢిల్లీబాబు రెడ్డి మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా 24 వేల మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఉండేవని, వైసీపీ హయాంలో అక్రిడిటేషన్లను 9 వేల మందికే ఇచ్చారని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడగానే పని చేసే జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్లు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం పూర్తయినా వైసీపీ హయాంలో ఇచ్చిన అక్రిడిటేషన్లనే రెన్యూవల్ చేస్తున్నారే తప్ప కొత్త అక్రిడిటేషన్లు ఇవ్వలేదని ఆయన తెలిపారు. ఏపిఎంఎఫ్ ఆవిర్భవించి పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు చేపట్టామని, 2026 జనవరి నెలాఖరు వరకు సభ్యత్వ నమోదు పూర్తి చేసి ఏపిఎంఎఫ్ సభ్యులందరికి గ్రూప్ ఇన్సూరెన్స్ చేయిస్తామని ప్రకటించారు. జిల్లాల వారీగా ఏపీఎంఎఫ్ దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నట్లు ఢిల్లీబాబు రెడ్డి తెలిపారు. ఏపిఎంఎఫ్ కు అనుబంధంగా చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం పని చేస్తుందని, త్వరలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఢిల్లీబాబు రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో పని చేసే ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ ఇవ్వాలని, జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు వృత్తి నైపుణ్యం పెంచేందుకు శిక్షణా తరగతులు అవసరం అని, అయితే ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిబంధనలకు విరుద్ధంగా కొన్ని యూనియన్ల సభ్యులకు మాత్రమే శిక్షణ ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. దీనిపై ప్రభుత్వానికి ఏపిఎంఎఫ్ తరపున ఫిర్యాదు చేయనున్నట్లు ఢిల్లీబాబు రెడ్డి తెలిపారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ మాజీ ఉపాధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత మన రాష్ట్రంలోని జర్నలిస్టుల కోసం ఆవిర్భవించిన ఏపిఎంఎఫ్ ను బలోపేతం చేసుకోవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. పలు రాష్ట్రాల్లో బలమైన జర్నలిస్టు యూనియన్లు ఏపిఎంఎఫ్ తో కలిసి పని చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయని, త్వరలో ఆయా రాష్ట్రాల యూనియన్లతో చర్చించి జాతీయ స్థాయి యూనియన్ ఒకటి ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఎంఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా చొల్లంగి అప్పాజీ (బి.ఆర్.కె న్యూస్ గోదావరి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్), రాష్ట్ర కార్యదర్శులుగా సత్య (టీవీ 9 ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), డోలా అప్పన్న (శ్రీకాకుళం), సురేందర్ రెడ్డి(తిరుపతి), సోమశేఖర్ (చిత్తూరు), డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులుగా కాకర సుధీర్ (ఏబిపి దేశం ఉమ్మడి తూర్పుగోదావరి), విశాఖపట్నం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా పి. శంకరరావులను నియమిస్తున్నట్లు ఏపిఎంఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఢిల్లీబాబు రెడ్డి ప్రకటించారు. ఈ సమావేశంలో ఏపీఎంఎఫ్ జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ (విశాఖపట్నం), మల్లికార్జున్ (నెల్లూరు), బాలాజీ యాదవ్ (చిత్తూరు), ఉదయ్ భాస్కర్(ఏలూరు), కాకర సుధీర్ (అంబేద్కర్ కోనసీమ), రాష్ట్ర కార్యదర్శి డోలా అప్పన్న, బాపట్ల ప్రతినిధి వైఎస్ రావు తదితరులు ప్రసంగించారు.



# "సూపర్ GST- సూపర్ సేవింగ్స్" అవగాహన సదస్సులో పాల్గోన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి





అనపర్తి తిలక్ రెడ్డి వర్తక సంఘం కళ్యాణ మండపం లో జిల్లా వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన"సూపర్ GST - సూపర్ సేవింగ్స్" అవగాహన సదస్సులో పాల్గొన్ని, "సూపర్ %+ు% - సూపర్ సేవింగ్స్" కర పత్రాలను ఆవిష్కరించిన అనపర్తి శాసనసభ్యులు,నెక్స్ట్ జనరేషన్ GST ప్రచార్ అభియాన్ కమిటీ ఆంధ్రప్రదేశ్ కో-కన్వీనర్ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి, తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర.
ఈ సందర్భంగా అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ...

మన దేశం అగ్రదేశంగా ఎదుగుతున్న నేపథ్యంలో కొన్ని అగ్ర దేశాలలో నెలకొన్న అసూయతో భారత్ ని ఒంటరి చేయాలని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ నరేంద్ర మోడీ గారి సమర్థతతో భారత్ విశ్వ గురు స్థానాన్ని ఆక్రమించడం జరుగుతుంది. నాలుగు రోజుల క్రితం జరిగిన వీటో సభకు 176 దేశాలు హాజరైతే అందులో 146 దేశాల మద్దతుని సాధించడం ద్వారా భారతదేశ%శీ% ప్రపంచ వ్యాప్తంగా నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో ఎంతటి గుర్తింపు పొందిందో మనందరం గ్రహించవలసిన అవసరం ఉంది. ఆ సమావేశంలో ఒకటి రెండు దేశాలు పగతో రగిలిపోయినప్పటికీ చైనా గాని, రష్యా గాని భారత్ కు బలమైన మద్దతు ఇవ్వడం ద్వారా భారతదేశాన్ని ఒక అగ్ర దేశంగా తీర్చిదిద్దిన వైనాన్ని మనందరం చూస్తు ఉన్నాం.ఆర్థిక రంగంలో నాలుగో స్థానానికి ఎదిగాం. రక్షణ రంగంలో బలమైన శక్తిగా మన దేశాన్ని తీర్చిదిద్దం ద్వారా నరేంద్ర మోడీ గారి సమర్థ నాయకత్వానికి ఒక నిదర్శనంగా మనం చెప్పవచ్చు.
కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ఏదైతే ప్రతిపక్షాలకు సంబంధించిన రాష్ట్రాలు వారి జీఎస్టీ మండలి మద్దతు తెలియ చెప్పాలని ఒక ఆలోచనతో జివిస్టి మండల సమావేశానికి తమ వ్యతిరేకత తెలియ చెప్పాడానికి వచ్చినప్పటికీ అక్కడ నరేంద్ర మోడీ గారు ప్రవేశపెట్టిన విధానం చూసి వారు కూడా ఏకగ్రీవంగా జివిస్టి మండలి లో ఈ సంవత్సరం ఆమోదం తెలపడం అనేది ఇవాళ నరేంద్ర మోడీ గారి సమర్థ నాయకత్వంకి నిదర్శనం అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.దానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారు ప్రతిపక్ష ఆర్థిక శాఖ మంత్రులను ఎ%శీ%తగానో కృషి చేసి వారిని ఒప్పించడం జరిగింది.
ఇవాళ ఒక పక్క రక్షణ రంగం,ఒక పక్క ఆర్థిక రంగం బలోపేతంగా ఉండడమే కాకుండా ఇవాళ సంక్షేమాన్ని సామాన్య ప్రజానికానికి అందిస్తూ, మరో పక్క అభివృద్ధిని అందిస్తూ, మరో పక్క సేవారంగంలో ఈ విధమైన సంస్కరణను తీసుకురావడంతో ఒక సుపరిపాలనని అందిస్తూ నరేంద్ర మోడీ గారి 11 సంవత్సరాల కాలం ఒక అమృత కాలమని అనడానికి ఇవాళ జీఎస్టీ తగ్గింపు సంస్కరణలలో ఏ విధమైన మార్పులు తీసుకువస్తున్నాయో దేశ ప్రజానికానికి అందరికీ తెలియజేస్తూన్నాను.ముఖ్యంగా క్యాన్సర్ కు ఉపయోగించే పరికరాలు గాని,ఇతర వైద్య సేవలు గాని వాటన్ని%శీ%టికీ సంబంధించి 18% ఉన్న జీఎస్టీను జీరో % కు తగ్గించడం ద్వారా పెద్ద ఎత్తున రోగులకు ఉపశమనం కలిగించే చర్యలను నరేంద్ర మోడీ ఎద్ద ఎత్తున రోగులకు ఉపశమనం కలిగించే చర్యలను నరేంద్ర మోడీ గారు నాయకత్వంలో ఇవాళ కేంద్ర ప్రభుత్వం చేపట్టడం జరిగింది.అదేవిధంగా అనేక రకమైన మెడికల్ కిట్స్ ఉన్నాయి ఆ మెడికల్ కిట్స్ అన్నింటిపై 12% ఉన్న జీఎస్టీని 5% తీసుకురావడం ద్వారా పెద్ద ఎత్తున ఇవాళ ఉపయోగకరంగా ఉండేలా చేయడం జరిగింది.అదేవిధంగా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి ఏదైతే భారతదేశం వ్యవసాయం ప్రాధాన్యత కలిగిన దేశం. ముందు దానికి ముఖ్యంగా వ్యవసాయానికి సంబంధించి ఏదైతే పనిముట్లు గాని, ఇతర వాటికి వాడతా ఉన్నామో దానికి సంబంధించిన జివిస్టిని 18% నుంచి 5 % కు తీసుకురావడం జరిగింది.ముఖ్యంగా గృహ ఉపకారణలు ఏదైతే విద్యుత్ పరికరాలు ఉన్నాయి వాటి పైన కూడా 25% ఉన్న టాక్స్ ఇవాళ 18% కు తీసుకురావడం జరిగింది. అనేక వస్తువులు ఇవాళ ముఖ్యంగా సామాజిక ప్రజానీకానికి నిత్యవసర వస్తువులు అదే విధంగా ఆరోగ్య రంగానికి సంబంధించి పూర్తిగా తొలగింపుతో పాటు ఇవాళ ఖరీదైన కార్ల విషయంలో కూడా చాలా పెద్ద ఎత్తున తగ్గే పరిస్థితి వచ్చింది.
ఇవాళ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు దాదాపుగా 50 వేల కోట్ల రూపాయలు ఆదాయాన్ని నష్టపోతున్న కానీ నరేంద్ర మోడీ గారు ప్రభుత్వం అంటే వ్యాపారం కాదు సేవ అనే దృక్పథంతో ఒక సేవ భావంతో ప్రజలకు ప్రయోజనాలు చేకూర్చాలని ఒక సత్సంకల్పంతో ఎంత పెద్ద ఎత్తున ఈ సంస్కరణకు పూనుకోవడం జరిగింది.ముఖ్యంగా ఈరోజు వర్తకులకు, కూటమి నాయకులకు అవాగాహన కలిపించడం కోసం వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగిందన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డిఈ సమావేశలో జిల్లా వాణిజ్య శాఖ అధికారులు, అనపర్తి నియోజకవర్గం వర్తకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



జగ్గయ్యపేట పట్టణంలో కోదాడ రోడ్డులో గల B కన్వెన్షన్ హాల్ నందు పట్టణానికి చెందిన తుమ్మేపల్లి వెంకట్ - వాగ్దేవి గార్ల దంపతుల కుమార్తెల ఓణీల వేడుక మహోత్సవంలో ఎమ్మెల్యే గారి దంపతులు పాల్గొన్నారు.
జగ్గయ్యపేట పట్టణంలో కొత్త వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మండపం నందు పట్టణానికి చెందిన మురారిశెట్టి మస్తాన్ రంగారావు - లక్ష్మీ గార్ల దంపతుల మనవరాలు నక్షత్ర ఓణీలు వేడుక మహోత్సవంలో ఎమ్మెల్యే గారి దంపతులు పాల్గొన్నారు.జగ్గయ్యపేట పట్టణంలో మెయిన్ రోడ్డు బంగారు కొట్ల సెంటర్ నకు చెందిన దుగ్గి



ఈశ్వరరావు గారి ఇంట్లో ఉప్పలమ్మ తల్లి కొలుపు కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గారు పాల్గొన్నారు.వత్సవాయి మండలం %డ% గ్రామంలో వడ్లమూడి అజేష్ గారి నివాసంలో ఉప్పలమ్మ తల్లి కొలుపు కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గారు పాల్గొన్నారు.వత్సవాయి మండలం, పెద్ద మోదుగు పల్లి గ్రామానికి చెందిన మద్దెల ఫ్రాన్సిస్ - అరుణ గార్ల దంపతుల కుమార్తె వివాహ ప్రధానం కార్యక్రమంలో పాల్గొని నూతన వధువుకు అక్షింతలు వేసి దీవించిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గారు.

## లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

### -ఎంపీ కేశినేని శివనాథ్ భరోసా



తిరువూరు, ,ఎల్లో సింగం
లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ కేశినేని శివనాథ్ భరోసా ఇచ్చారు. తిరువూరు అష్టలక్ష్మి ఆలయం సమీపంలో తిరువూరు లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశానికి ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సందర్భంగా లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ తమ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు.

## ఎంపీ కేశినేని చిన్ని పై మాట్లాడే స్థాయి అవినాష్ కి లేదు

### దసరా వేడుకలు, విజయవాడ ఉత్సవ్ ఘన విజయం సాధించాయి

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్



విజయవాడ నగరానికి మంచి పేరు కూటమి ప్రభుత్వంలో వస్తుంటే దానిని చూసి ఓర్వలేక వైసీపీ నేత దేవినేని అవినాష్ ఎంపీ కేశినేని చిన్ని పై లేనిపోని ఆరోపణలు చేయడం దారుణమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్నా) అన్నారు. ఆదివారం విజయవాడలోని గాంధీ నగర్ లో తన కార్యాలయంలో ఆయన మాట్లాడారు. విజయవాడ ఎంపీగా కేశినేని చిన్ని గెలుపొందిన నాటి నుండి విజయవాడ నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని తెలిపారు. విజయవాడ నగరంలో ఇంద్రకీలాద్రిపై నిర్వహిస్తున్న దసరా వేడుకలు దేశవ్యాప్తంగా కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా విజయవాడ ఉత్సవ్ మరియు దసరా వేడుకలు ఘనంగా నిర్వహించడానికి ఎంపీ కేశినేని చిన్ని ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేశారని తెలిపారు. విజయవాడ ఉత్సవ దసరా వేడుకలు ఘనంగా నిర్వహించి విజయవాడ నగరానికి మంచి పేరు వస్తే, ఓర్వలేని దేవినేని అవినాష్ తాడేపల్లి వేదికగా జగన్ రాసి ఇచ్చిన స్క్రిప్ట్ చదివి అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఒక్క వైసీపీ నేత కూడా గెలవక పోవడానికి కారణం అభివృద్ధిని కూడా వైసిపి నేతలు గతంలోని అడ్డుకున్నారని అందుకనే ప్రజలు వారిని నమ్మలేదు కాబట్టే ఉమ్మడి కృష్ణాజిల్లాలో వైసిపి పార్టీ తుడుచుకుపోయిందని తెలిపారు. మరోసారి విజయవాడ నగర అభివృద్ధిపై లేనిపోని ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి వైసిపి నేతలకు చెబుతారని హెచ్చరించారు. ఎంపీ కేసినేని చిన్ని గురించి మాట్లాడే స్థాయి కూడా దేవినేని అవినాష్ కి లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# టిడిపి కార్యకర్తలకు అండగా నిలుస్తా

## ఎంపీ కేశినేని శివనాథ్

**-విజయవాడ ఉత్సవ్ ఘన విజయం**

**-ఎంపీ కేశినేని శివనాథ్**

**-అన్ని వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం - ఎంపీ కేశినేని**

**-సార్వత్రిక ఎన్నికల్లో తిరువూరులో క్లీన్ సీప్ చేస్తాం- ఎంపీ కేశినేని శివనాథ్**

**-టిడిపి కార్యకర్తల కృషి వల్లే ఘనవిజయం సాధించాం - ఎంపీ**

తిరువూరు, ఎల్లో సింగం

తిరువూరు పట్టణం మరియు రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ కు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. టీడీపీ శ్రేణులు లక్ష్మీపురం నుంచి తిరువూరు వరకు ద్విచక్ర వాహనాలు, కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలాల నుంచి వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలతో తిరువూరు పట్టణం పసుపుమయమైంది. పర్యటనలో భాగంగా ఎంపీ కేశినేని శివనాథ్ తిరువూరు బైపాస్ రోడ్డులోని అయ్యప్పస్వామి, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణం అంతటా టీడీపీ శ్రేణులు ఎంపీపై పూల వర్షం కురిపిస్తూ బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా పట్టణం అంతా పసుపు జెండాలతో, కార్యకర్తల నినాదాలతో మార్మోగి పండుగ వాతావరణాన్ని తలపించింది. ఎంపీ పర్యటనతో తిరువూరు పట్టణంలో మొత్తం సందడి వాతావరణం నెలకుంది. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని, ఎవరైనా కార్యకర్తల జోలికి వస్తే ఉపేక్షించనని స్పష్టం చేశారు. టిడిపి కార్యకర్తలకు దోచుకోవడం, దాచుకోవడం రాదని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతం కోసం పనిచేస్తారని తెలిపారు. కార్యకర్తల కృషి ఫలితంగానే సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించామన్నారు. ఎన్నికల సమయంలో కార్యకర్తలు పడిన కష్టాన్ని జీవితంలో ఎప్పటికీ మర్చిపోనని అన్నారు. ఎన్నికల హామీల మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం చేపట్టిన "సూపర్ సిక్స్" పథకాలు సూపర్ హిట్ అయ్యాయని అన్నారు. హామీలకే పరిమితం కాకుండా, ప్రజా సంక్షేమ పథకాలను ప్రభుత్వం పెద్ద ఎత్తున అమలు చేస్తోందని వివరించారు. విజయవాడ ఉత్సవ్ అమ్మవారి ఆశీస్సులతో అంగరంగ వైభవంగా జరిగినట్లు ఎంపీ గుర్తుచేశారు. 11 రోజులపాటు జరిగిన దసరా ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చి సాంస్కృతిక, ఆధ్యాత్మిక, వినోదభరిత కార్యక్రమాలను ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చి సాంస్కృతిక, ఆధ్యాత్మిక, వినోదభరిత కార్యక్రమాలను ఆస్వాదించారని చెప్పారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం "ఆటో డ్రైవర్ల సేవలో" పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని, దీనిలో భాగంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఒక ఆటో డ్రైవర్ ఖాతాకు రూ.15 వేలు



జమచేసి పథకాన్ని ప్రారంభించారని వివరించారు. అన్ని వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. తిరువూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంలో విజయవాడ నుంచి వచ్చిన ఒక ఆకురౌడీని టిడిపి కార్యకర్తలు టోల్ గేట్ వద్ద అడ్డుకొని వెనక్కి తరిమేశారని, అతను పోలీసులను బతిమాలుకొని క్షేమంగా విజయవాడకు వెళ్ళాడని ఎంపీ చెప్పారు. మూడుసార్లు ఎన్నికల్లో ఓడిపోయిన, కనీసం కార్పొరేటర్‌గా కూడా గెలవలేని వ్యక్తి తన గురించి మాట్లాడటం హాస్యాస్పదమని ఆయన ఎద్దేవా చేశారు. వైఎస్ఆర్సిపి నాయకులు విజయవాడ ఉత్సవ్ పేరిట అసత్యాలు ప్రచారం చేస్తూ, కోట్లు దోచుకున్నట్టు ఆరోపించడం దుర్మార్గమని, ప్రజలు గుణపాఠం చెబుతున్నా వారికి బుద్ధి రావడం లేదని అన్నారు. అసత్యాలు ప్రచారం చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, పద్ధతి మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తిరువూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయం సాధించడమే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అవసరమైతే తిరువూరులోనే కూర్చుని క్లీన్ సీప్ చేస్తానని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు సఖవాసి శ్రీనివాసరావు, తెలుగు యువత నాయకుడు కొత్తపల్లి ఆశిష్ లాల్, తిరువూరు పట్టణ, నాలుగు మండలాల అధ్యక్షులు శ్రీనివాసరావు, దుబ్బాక వెంకటేశ్వర్లు, మానికొండ రామకృష్ణ, రాయల సుబ్బారావు, పీక్లనాయక్, పార్టీ నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు, తాళ్లూరి రామారావు, సుంకర కృష్ణమోహన్, ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు, సంకురాత్రి జనార్ధనరావు, గద్దె వెంకటేశ్వరరావు, వీరారెడ్డి, వై పుల్లయ్య చౌదరి, డి వెంకటకృష్ణారావు, అలవాల రమేష్ రెడ్డి, గడ్డి కృష్ణారెడ్డి, జి రాంప్రసాద్ రెడ్డి, మాదాల హరిచరణ్, తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రజలకు సౌకర్యవంతంగా టిడ్కో కాలనీను తీర్చిదిద్దుతాం

## గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**-రూ.40 లక్షలతో ఏర్పాటుచేసిన... 10 హెచ్.పి సామర్థ్యం గల బోర్ వెల్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే**

**-మరో రూ.30 లక్షల నిధులతో మరిన్ని బోర్ వెల్స్ ఏర్పాటు...**

**-టిడ్కో కాలనీ నివాసితులకు రెండు పూటలా నిరంధిస్తాం...**

**-గత పాలకుల తప్పిదాలతో....టిడ్కో నివాసితులకు కష్టాలు.... వాటన్నింటినీ సరిచేస్తున్నా**

**-కాలనీను మురికి కుపంలా మారనివ్వను....ప్రజలకు పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించే బాధ్యత నాది**

గుడివాడ ఎల్లో సింగం

గత పాలకుల అనాలోచిత నిర్ణయాలతో అస్తవ్యస్తంగా తయారైన గుడివాడ టిడ్కో కాలనీను ప్రజలకు సౌకర్యవంతంగా తీర్చి దిద్దుతానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. కాలనీలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఆయన చెప్పారు. గుడివాడ పట్టణం టిడ్కో కాలనీలో 40 లక్షల నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన 10 హెచ్.పి. సామర్థ్యం కలిగిన పవర్ బోర్ వెల్స్ ను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా బోర్ల ద్వారా వచ్చిన నీటిని తాగిన ఎమ్మెల్యే రాము... సంతృప్తి వ్యక్తం చేస్తూ.... నీటి నాణ్యతా పరీక్షలకు పంపాలంటూ అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... టిడ్కో కాలనీ నివాసితులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా అన్ని విధాలుగా కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. గత పాలకులు చేసిన తప్పులను సరిచేస్తున్నామన్నారు. కనీస వసతులు కూడా లేకుండా లబ్ధిదారులకు ఫ్లాట్లను అప్పగించడంతో వాళ్లు నానా అవస్థలు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. టిడ్కో కాలనీ నివాసితులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా అన్ని విధాలుగా కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. గత పాలకులు చేసిన తప్పులను సరిచేస్తున్నామన్నారు. కనీస వసతులు కూడా లేకుండా లబ్ధిదారులకు ఫ్లాట్లను అప్పగించడంతో వాళ్లు నానా అవస్థలు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వారు చేసిన తప్పులకు కాలనీ మురికి కుపంలా మారే పరిస్థితి ఏర్పడిందన్నారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ అద్భుతమైన కాలనీగా గుడివాడ టిడ్కోను అభివృద్ధి చేస్తామన్నారు. కాలనీలో నెలకొన్న అద్వాన్న పరిస్థితులను సరి చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ప్రాధాన్యత ప్రకారం శానిటేషన్, డ్రైనేజీ, త్రాగునీరు ఇలా ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తున్నట్లు ఆయన చెప్పారు. పారిశుద్ధ్య మెరుగుకు పదిమంది సానిటేషన్ సిబ్బందిని నియమించామని భవిష్యత్తులో వారి సంఖ్యను పెంచుతామన్నారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ అద్భుతమైన కాలనీగా



గుడివాడ టిడ్కోను అభివృద్ధి చేస్తామన్నారు. కాలనీలో నెలకొన్న అద్వాన్న పరిస్థితులను సరి చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ప్రాధాన్యత ప్రకారం శానిటేషన్, డ్రైనేజీ, త్రాగునీరు ఇలా ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తున్నట్లు ఆయన చెప్పారు. పారిశుద్ధ్య మెరుగుకు పదిమంది సానిటేషన్ సిబ్బందిని నియమించామని భవిష్యత్తులో వారి సంఖ్యను పెంచుతామన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరమ్మతులకు ఆధునిక యంత్రాలతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం 40 లక్షల నిధులతో ఐదు బోర్ వెల్స్ వేసామని, మరిన్ని నిర్మించేందుకు మరో 30 లక్షలు నిధులు మంజూరు అయ్యాయన్నారు. ప్రజలకు రెండు పూటల నీటిని సరఫరా చేస్తామని వెల్లడించారు. కాలనీను సుందర మయంగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషిలో స్థానిక ప్రజలు కూడా భాగస్వాములై తమ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, నిరంజన్,లలిత, మున్సిపల్ ఎం ఈ ప్రసాద్, డిఇ శివాజీ, స్థానిక ప్రజలు,మహి కీర్తి ఇన్ ఫ్రా సంస్థ ప్రతినిధులు, మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# దశలవారీగా రెవెన్యూ గ్రామాల్లో రీ-సర్వే పనులు

**-ఈ దశలో ఐదు మరో గ్రామాల్లో జిల్లాలో రీ సర్వే ప్రారంభం**

**-నర్సింహాపురం అగ్రహారం నేడే గ్రామ సభ**

**-నోడల్ అధికారిగా జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్**

**-జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

రాజమహేంద్రవరం, ఎల్లో సింగం

తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 272 రెవెన్యూ గ్రామాల్లో రీ%-%సర్వే పనులు దశల వారీగా చేపడుతున్నట్లు, అందులో భాగంగా అక్టోబర్ 3 వ తేదీ నుంచి మరో ఐదు గ్రామాల్లో రీ సర్వే పనులు ప్రారంభం అయ్యాయని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. అందులో భాగంగా సోమవారం కోరుకొండ మండలం నర్సింహాపురం అగ్రహారం గ్రామంలో రీ సర్వే గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గతంలో 190 గ్రామాల్లో రీ-సర్వే పూర్తయిందని, వాటిపై వస్తున్న అర్జీలను ఎప్పటి కప్పుడు క్షేత్ర స్థాయిలో పరిశీలనా చేయడం ద్వారా పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తదుపరి 16 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చెయ్యగా, మరో 15 గ్రామాల్లో రీ సర్వే పనులు ప్రస్తుతం చురుగ్గా జరుగుతున్నట్లు పేర్కొన్నారు.గ్రామాల్లో రీ సర్వే పనులు ప్రస్తుతం చురుగ్గా జరుగుతున్నట్లు పేర్కొన్నారు.అక్టోబర్ 3 నుండి మరో 5 గ్రామాల్లో రీ%-%సర్వే పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ఈ రీ-సర్వే ప్రక్రియకు జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్నారని కలెక్టర్ తెలిపారు.రీ సర్వే గ్రామాల మండలం/ గ్రామాల జాబితా:చాగల్లు మండలం : ఎస్.ముప్పవరం, దారవరం,తాళ్లపూడి మండలం : తాళ్లపూడి, కుక్కునూరు,కోరుకొండ మండలం : నర్సింహాపురం అగ్రహారంరీ-సర్వే ప్రధాన ఉద్దేశ్యం భూయజమానుల యాజమాన్య హక్కులను స్పష్టంగా నమోదు చేయడం, భూవివాదాలను నివారించడం అన్నారు. రీ సర్వే చేసిన తర్వాత ప్రతి రైతు%-%భూస్వామికి డిజిటల్ ఆధారాలతో కూడిన శాశ్వత రికార్డులు కల్పించడం ముఖ్య ఉద్దేశ్యమని కలెక్టర్ పేర్కొనడం జరిగింది. భూయజమానులు, గ్రామస్థులు రీ-సర్వే సమయంలో రెవెన్యూ, సర్వే అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి విజ్ఞప్తి చేశారు.



# విశ్రాంత ఉపాధ్యాయులకు సత్కారం...





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం సం దర్భంగా బొబ్బిలి నియోజకవర్గంలో ఉన్న విశ్రాంత ఉపాధ్యాయులను ఆది వారం బొబ్బిలి కోటలో స్థానిక ఎమ్మెల్యే బేబినాయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ సమసమాజ నిర్మాణం లో గురువుల పాత్ర ఎంతో కీలకమని, ఉన్నత చదువులతో ఎందరినో మన దేశ అభివృద్ధి కోసం అందించారని కొనియాడారు.కూటమి ప్రభుత్వం గత నెలలో కొందరు ఉపాధ్యాయులను ఉత్త మ ఉపాధ్యాయులుగా గుర్తించడం జరి గిందని అన్నారు,వారిని కూడా సత్కరిం చే అవకాశం తనకి కలిగినందుకు ఎం తో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే బేబి నాయన అన్నారు.బొబ్బిలి నియోజక వర్గ పరిధిలోని ఉన్న ఉపాధ్యాయులు మరియు విశ్రాంత ఉపాధ్యాయులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని తెలియజేశారు,వారికి ఎటువంటి సహా యం కావాలన్నా తాను అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు మరి యు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లా డ భాస్కరరావు, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారా యణ,కర్రి సత్యనారాయణ,లచ్చుపతు ల జగన్నాధం తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలకు అక్కాచెల్లెళ్లు




సీతంపేట అక్టోబర్ 5(ఎల్లో సింగం)

స్థానికగురుకుల బాలికల గిరిజన ఆశ్రమపాఠశాలలోపదోతరగతిచదువుతున్న హిమరక లక్షిత,సెకండ్ ఇంటర్ చదువుతున్నహిమరక సంయుక్త రాష్ట్రస్థాయివిలువిద్యపోటీలకుఎంపికయ్యారు.ఆదివారంశ్రీకాకుళంలోజరిగిన జిల్లాస్థాయి పోటీల్లో వివీరిద్దరూఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్లఐటిడిఎ పిఒ పవర్ స్వప్నిల్ జగన్నాథ్,ఎపిఒచినబాబు, డిడి అన్నదొర, డిప్యూటీ డిఇఒ రామ్మోహన్రావు,పాఠశాలప్రిన్సిపాల్అరుణజ్యోతి,సూర్యకుమారి,తండ్రిహిమరక ప్రసాదరావుఅభినందించారు.రాష్ట్రస్థాయి హాకీకి సీతంపేట విద్యార్థులు నియోజకవర్గ స్థాయి 69 ఎస్జిఎఫ్ హాకీ పోటీలకు స్థానిక గిరిజన బాలురఆశ్రమఉన్నతపాఠశాలవిద్యార్థులుఎంపికయ్యారు. ఆదివారం శ్రీకాకుళం జిల్లాలో జరిగిన పోటీల్లో వీరు జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికిఅండర్-14 హాకీకిషబీర్,జోగేంద్రఎంపికయ్యారు. అలాగే హాకీఅండర్-17విభాగానికి విద్యార్థులు అగోయా,నవీన్, ప్రసన్న, త్రినాధ్, అఖిల్రాష్ట్రస్థాయిపోటీలకుఎంపికయ్యారు.వీరిఎంపికపట్లప్రధానోపాధ్యాయుల ఎటి.చంద్రరావు డిప్యూటీ వార్డెన్ గాసయ్య, డిడి అన్నదొర, డిప్యూటీ డిఇఒరామ్మోహన్రావుఅభినందించారు.

# ఎవరూ ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదు...

## శివన్నపేట పాఠశాలకు వారం రోజులు సెలవు

### జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలంలో శివన్నపేటలో గల గిరిజన ఆశ్రమ పాఠశాలకు రేపటి నుంచి (అక్టోబర్ 06) వారం రోజులు పాటు సెలవులను ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన జారీచేశారు. సీరం బైలి రుబిన్ 5 పాయింట్లకు మించి ఉంటే ముందస్తు జాగ్రత్తలు మరియు మెరుగైన వైద్యం కొరకు విశాఖపట్నం కెజిహెచ్ కి తరలించడం జరుగుతుందన్నారు. అలాగే శివన్నపేటలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో అందరి దగ్గర రక్త నమూనాలు తీసుకోవడం జరిగిందని, వాటి రిపోర్టులు ఇంకా రాలేదని అన్నారు. త్వరలోనే నివేదికలు రానున్నాయని, నివేదిక వచ్చిన పిదప తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. అంతవరకు ప్రతి విద్యార్థిని క్షేత్ర స్థాయిలో వైద్య



సిబ్బంది పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. అలాగే ఎటువంటి సంఘటనలు జరుగకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా అక్టోబర్ 06 సోమవారం నుంచి వారం రోజులు పాటు ప్రత్యేక సెలవులను ఇవ్వడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు..

## రోడ్డుకి ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగింపు



సీతంపేట అక్టోబర్ 5(ఎల్లో సింగం)

సీతంపేట మండలం నాయకమ్మగూడ పంచాయతీ పరిధిగల గడిగుజ్జి గ్రామంలో ఆదివారం గ్రామస్తులు అంత కలిసి శ్రమదానం తో జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమాన్ని చేపట్టారు.ఘాటు రోడ్డు లో మలుపులు దగ్గర రోడ్డుకి ఇరువైపున పెద్దపెద్ద మొక్కలు పెరగడంతో ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి ప్రమాదాలు నివారించడానికి గడిగుజ్జి గ్రామస్తులు అంత కలిసి రోడ్డు కి ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను తుప్పలను తొలగించారు. పోల్ల రోడ్డు నుండి మఠ్రిమానుగూడ గ్రామం వరకు రోడ్డు కు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్

# తిరువూరు ఐషర్ ట్రాక్టర్ షోరూమ్‌లో రైతులకు ట్రాక్టర్ల పంపిణీ

## -జీఎస్టీ తగ్గడంతో రైతులకు మేలు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)



తిరువూరు, (ఎల్లో సింగం)

తిరువూరు ఐషర్ ట్రాక్టర్ షోరూమ్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమానికి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు కొనుగోలు చేసిన ట్రాక్టర్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ వ్యవసాయ రంగమే దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని పేర్కొన్నారు. రైతు కష్టానికి తగిన గుర్తింపు రావాలంటే ఆధునిక పరికరాలు, సౌకర్యాలు అందుబాటులోకి రావాలని, ఆ దిశగా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం అని అన్నారు.ఇటీవల జీఎస్టీ తగ్గిన కారణంగా రైతులకు ట్రాక్టర్లు మరింత తక్కువ ధరకు లభిస్తున్నాయని, ఇది వ్యవసాయ రంగానికి చాలా పెద్ద మేలు చేస్తుందని ఆయన వివరించారు. రైతు సంక్షేమమే తమ ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యమని, ఎప్పటికప్పుడు రైతుల సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని కేశినేని శివనాథ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐషర్ కంపెనీ ఏజీఎం రమేష్ నాయుడు, టీఎం రసూల్, షోరూమ్ అధినేత కే. వినోద్, షోరూమ్ మేనేజర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల జీవనఆధారానికి భరోసా

## టిడిపి నాయకురాలు గులివిందల లీలావతి


విజయవాడ ఎల్లో సింగం.
విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం అజిత్ సింగ్ నగరంలోని మాకినేనిబసవపున్నయ్య స్టేడియంలో "ఆటో డ్రైవర్ల సేవలో " కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి. మంత్రి శ్రీ నారా లోకేష్ గారికి,సెంట్రల్ నియోజకవర్గం ప్రభుత్వ విప్ శాసనసభ్యులు బోండా ఉమా మహేశ్వరరావు గారికి. డాబా కోట్లు సెంటర్ దగ్గర రాష్ట్ర నాగ వంశీ సాధికారక సమితి చైర్మన్ శ్రీ ఎరుబోతు రమణ గారి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు,ఈ సందర్భముగా లీలావతి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఆటో యూనియన్ సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలు కుటుంబాల ఆర్థిక ఇబ్బందులు తెలుసుకొని ఆటో సోదరులకు సంవత్సరానికి రూ15 వేలు అందించే "ఆటో డ్రైవర్ సేవలో" కానీ తీసుకొచ్చారు, సూపర్ సిక్స్- సూపర్ హిట్ మహా సభలో ఈ పథకన్ని ప్రకటించడం, ఈరోజు ప్రారంభించడం నిజంగా చారిత్రత్మక నిర్ణయం, ఇది టీడీపీ,కూటమి ప్రభుత్వానికి కార్మికుల సంక్షేమంపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా సొంత ఆటో, టాక్సీ, క్యాబ్ డ్రైవర్లను సంక్షేమంపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా సొంత ఆటో, టాక్సీ, క్యాబ్ డ్రైవర్లను గుర్తించి మొత్తం 2.90.234 మందికి అద్ది చేకూరేలా ప్రభుత్వం 435.35 కోట్ల నిధులు కేటాయించటం విశేషం అన్నారు, ఒక్కొక్క డ్రైవర్ కు ఏడాదికి రూ 15.000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తుంది. ఇందులో 2.64 లక్షల ఆటో డ్రైవర్లకు, 6.400 క్యాబ్ డ్రైవర్లకు,20.072 టాక్సీ డ్రైవర్ల లబ్ధిదారులుగా ఉన్నారు, పథకం వల్ల మన విజయవాడలో సుమారుగా 20,000 ఆటో సోదరుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కలగనుందన్నారు,ఎన్నికల సమయంలో హామీ ఇవ్వకపోయినా ఆటో డ్రైవర్ల సమస్యలను సీరియస్ గా తీసుకొని వారికోసం "ఆటో డ్రైవర్ల సేవలో "పథకం ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు



గారికి, ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి. అలాగా మంత్రివర్యులు నారా లోకేష్ గారికి, మా నియోజకవర్గ ఎమ్మెల్యే బోండా ఉమా గారికి.. రాష్ట్ర ప్రజల తరపున. ఆటో డ్రైవర్ సోదరులు తరుపున.57.డివిజన్ మహిళలందరు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశీ సాధికార సమితి చైర్మన్ శ్రీ ఎరుబోతు రమణ గారు, డ్వాక్రా అంగన్వాడీ అధ్యక్షురాలు గులివిందల లీలావతి గారు,%ం%% కబీర్ గారు,57వ,మాజీ అధ్యక్షురాలు కళ్లేపల్లి ఉష రాణి గారు, సరోజ గారు,శృతి గారు. రేణుక గారు,అనసూయ గారు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నవ దంపతులు నందగీతా సారధి, హిమజ దంపతులను ఆశీర్వదించిన విక్కుర్తి.

విజయవాడ: ఎల్లో సింగం
నవ దంపతులు నరహరిశెట్టి నందగీతా సారధి, హిమజ దంపతులను ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు ఆశీర్వదించారు.నరహరిశెట్టి పిచ్చేశ్వరరావు ( లేటు ), లక్ష్మి దంపతుల కుమారుడు నందగీతా సారధికి అలాగే విజయవాడ వాస్తవ్యులు శంకర నాగ వెంకట సురేష్ కుమార్, అనురాధ దంపతుల కుమార్తె హిమజ ల వివాహం విజయవాడలో గల ముత్యాలంపాడులోని రామాలయం కళ్యాణ మండపంలో శనివారం రాత్రి ఘనంగా జరిగింది. నూతన దంపతుల రిసెప్షన్ ఆదివారం మధ్యాహ్నం అవనిగడ్డ మండలంలోని కోడూరు రోడ్డులో గల AKన్వెన్షన్ హాల్ లో వైభవంగా జరిగింది. రిసెప్షన్ కు హాజరైన విక్కుర్తి శ్రీనివాస్ నూతన దంపతులు నందగీతా సారథి, హిమజ దంపతులకు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో విక్కుర్తి రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ,పులిగడ్డ చంద్ర , బర్మా శ్రీను, రేపల్లె ముసలయ్య, వి.రాజా



లతో పాటు నవ దంపతుల కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## శిశు గృహంలో పసికందు మృతిపై విచారణ మంత్రి సంధ్యారాణి




బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
అనంతపురం ఐసీడీఎస్ శిశు గృహంలో పసికందు మృతిపై మంత్రి సంధ్యారాణి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ ఘటనపై ఆమె విచారణకు ఆదేశించారు. సిబ్బంది మధ్య వివాదాలతో బిడ్డకు పాలు పట్టకపోవడమే మృతికి కారణమని ఆరోపణలున్నాయి. మరోవైపు సంబంధిత అధికారులు పసిబిడ్డ మృతికి అనారోగ్యమే కారణమని చెబుతున్నారు. ఘటనపై ఐసీడీఎస్ ఉన్నతాధికారులు విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని మంత్రి సంధ్యారాణి ఆదేశించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లల సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని మంత్రి హెచ్చరించారు.

## సామాజిక అభివృద్ధిలో ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావాలి

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
సామాజిక అభివృద్ధిలో, సమాజ సేవలో ఉపాధ్యాయుని భాగస్వామ్యం కీలకం అని రోటరీ క్లబ్ ఫౌండేషన్ చైర్ డాక్టర్ సజ్జ అప్పలరాజు అన్నారు.ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ నేపథ్యంలో క్లబ్ అధ్యక్షులు వారణాసి శ్రీహరి, కార్యదర్శి శివకాంత్ ల ఆధ్వర్యంలో రోటరీ కార్యా లయంలో కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా అంత ర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయునిగా విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తూ సమాజసేవకునిగా సమాజానికి ఆదర్శవంతమైన సేవలు అందిస్తున్న జె సి రాజు కు రోటరీ, కారుణ్య సంస్థలు రోటరీ కార్యాలయంలో ఘనంగా సత్క రించారు.ఈ సందర్భంగా రోటరీ కమ్యూ నిటీ సర్వీస్ చైర్మన్ గెంబలి శ్రీనివాసరా వు మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా కారు ణ్య,రోటరీ సంస్థల ద్వారా సమాజంలో ఉన్న బీదలకు, పేదలకు, అనారోగ్య పీ డితులకు, నిస్సహాయ స్థితిలో ఉన్నవా రికి ,కుటుంబాలను పోషించుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నవారికి, దీర్ఘకాలిక రోగులకు ,దివ్యాంగులకు, ఎయిడ్స్ బాధితులకు వృద్ధులకు,నిస్స హాయులైన మహిళలకు చేయూత నివ్వటం,పేద విద్యార్థులకు ఆర్థిక సహ కారం అందివ్వటం లాంటి సేవా కార్యక్ర మాలు జె సి రాజు మాస్టారు నిర్వహి స్తున్నారని అన్నారు.ఒక




ఉపాధ్యాయు దు ఇంత సుదీర్ఘకాలంగా సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహించటం గొప్పవిషయమని, ప్రపంచ ఉపాధ్యా య దినోత్సవం నేపథ్యంలో ఇలాటి సేవా తత్పరులను సత్కరించుకోవటం సామాజిక బాధ్యతని అన్నారు.జె సి రాజు మాస్టారు చేసిన సేవలు ద్వారానే సమాజంలో మంచి గుర్తింపును పొందా రన్నారు. మరిన్ని సేవలు సమాజానికి అందించాలని అభిలాషించారు.ఈ సమావేశంలో రోటరీ, కారుణ్య సంస్థల సభ్యులు సింద్రీ శ్రీనివాసరావు, ప్రవీణ్, రా కృష్ణ,శ్రీ దేవి, శంకరరావు తదితరు లు పాల్గొన్నారు..

## బొంతల కోటి ని సన్మానించిన ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
బొబ్బిలి మండలం కోమటిపల్లి గ్రామా నికి చెందిన బొంతలకోటి శంకరరావు జానపద కళల విభాగంలో పలు అవా ర్డులు అందుకున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బేబినాయన ఆదివారం బొ బ్బిలి లో కోటలో బొంతలకోటి శంకరరావు ను ఘనంగా సత్కరించారు. ఈమేరకుబొంతలకోటి శంకరరావు ని ఈసన్ చారి టబుల్ ట్రస్ట్ రాజస్థాన్ వారు "భారత్ గౌరవ అవార్డు", కలకత్తా వెల్ రెడ్ ఫౌం డేషన్ వారు "రవీంద్రనాథ్ ఠాగూర్ జీవిత సాఫల్య పురస్కారం", తెలుగు సంస్కృతి సాహితీ ట్రస్ట్ హైదరాబాద్ వారు తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ "తెలుగు సంస్కృతి సాహిత్య జాతీయ పురస్కారం" తదితర అవార్డులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోమ టిపల్లి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగను పురస్కరించుకుని విజయనగరం ఉత్సవాలు -2025

విజయనగరం ఎల్లో సింగం న్యూస్
ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగను పురస్కరించుకుని నిర్వహిస్తున్న విజయనగరం ఉత్సవాలు -2025 ను ముఖ్య అతిథులుగా హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాసరావు , జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కొండపల్లి శ్రీనివాస్ , పార్లమెంట్ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు , స్థానిక శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు , డీసీసీబీ చైర్మన్, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు శ్రీ



కిమిడి నాగార్జున , రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ శ్రీ కర్రోతు బంగార్రాజు , బీజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ రాజేష్ వర్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ పైడితల్లి అమ్మవారి కోవెల వద్ద నుండి శోభా యాత్ర ర్యాలీ ప్రారంభించి కోట జంక్షన్ వరకు నిర్వహించారు,శ్రీ పైడితల్లి అమ్మవారి కోవెల వద్ద నుండి శోభా యాత్ర ర్యాలీ ప్రారంభించి కోట జంక్షన్ వరకు నిర్వహించారు, అనంతరం కోట ఎదురుగా గల బొందుకలదిబ్బ వద్ద ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు.మరియు ఉత్సవాల సందర్భంగా కోటలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను, అయోధ్య మైదనంలో ఏర్పాటు చేసిన పెట్ షో ను మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.

# ద్విచక్ర వాహన మెకానికర్ల సంక్షేమానికి కృషి





**రాజమహేంద్రవరం :ఎల్లో సింగం**

ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 350 మంది ద్విచక్ర మెకానికర్లకు యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి వారికి అందించడం జరిగింది. స్థానిక ఆర్టీసి కంప్లెక్స్ పక్కన ఉన్న శ్రీ రాజరాజేశ్వరి కల్యాణ మండపంలో ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కూడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో, టిడిపి నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మాట ఇచ్చాం... నెరవేర్చమన్నారు. తమ కూటమి ప్రభుత్వం అవసరాలు తెలుసుకుని సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. సూపర్ సిక్స్ లోని దాదాపు అన్నీ పథకాలు అమలు చేయడం జరిగింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కారణంగా ఆటో డ్రైవర్లు కాస్త ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి వారి కోసం కూటమి ప్రభుత్వం ప్రతి ఏడాది రూ. 15000 ఇస్తోందన్నారు. గత వైఎస్సార్సీపీ ఆటో కార్మికులకు రూ. 10000 వేలు ఇస్తే తాము రూ. 15000 ఇచ్చామన్నారు. రూ. 1400 కోట్లతో రోడ్లు బాగుచేసినట్టు తెలిపారు. షరతులతో కూడిన పథకాలు వారివి... హద్దుల్లేని సంక్షేమం మాది అని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే సహకారంతో దాతలు కూడా ముందుకు వచ్చి పేదలను ఆడుకోవాలని పిలుపునిచ్చారు. తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున పేద విద్యార్థులు, క్రీడాకారులకు సహకారం అందించడం, అలాగే నిరుపేదలకు వైద్యం కోసం ఆర్థికం సహకారం అందిస్తున్నామని తెలిపారు. క్రీడాకారులకు సహకారం అందించడం, అలాగే నిరుపేదలకు వైద్యం కోసం ఆర్థికం సహకారం అందిస్తున్నామని తెలిపారు.మెకానిక్ల సంక్షేమం కోసం ప్రమాద బీమా చేయించినట్టు తెలిపారు. అందరి సంక్షేమాన్నే తాము, తమ కూటమి ప్రభుత్వం కోరుకుంటున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కూడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ మెకానిక్ డే రోజున ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హామీ ఇచ్చారు... ఇప్పుడు నెరవేర్చారు. భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున అనేకం చేస్తున్నారు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అని అన్నారు. ప్రతిపక్షంలో చాలా ఇబ్బందులు పడ్డారు. అప్పటి అధికార పార్టీ వైకాపా ప్రజా ప్రతినిధి ఇబ్బందులు పెట్టాడు, ఇప్పుడు కనిపించకుండా పోయాడు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రెస్ట్ లేకుండా పని చేసే ప్రజా నాయకులు ఆదిరెడ్డి శ్రీనివాస్ అని కొనియాడారు. నేనున్నానంటూ తోడుండే నాయకుడు ఆదిరెడ్డి శ్రీనివాస్ అని అన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తారు ఆయన అని అన్నారు. టిడిపి నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు, నగర ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా మాట్లాడుతూ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ఏకైనా నాయకుడు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్. చర్చ్ లు, మసీదులు, దేవాలయాల అభివృద్ధికి ఆయన కృషి చేస్తున్నారు. గత ప్రభుత్వం అందరి సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి పక్కన పెట్టేసింది. మిగిలిన నియోజకవర్గాలకు ఆదర్శంగా మన రాజమండ్రిని నిలిపేలా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ద్విచక్ర మెకానికర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కేవలం అభివృద్ధి మాత్రమే కాక, సంక్షేమాన్ని కూడా ప్రధానం



**తిరుపతి, ఎల్లో సింగం**

ఆటో డ్రైవర్ల సేవ పథకం కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఈ కార్యక్రమాన్ని వర్చువల్ ద్వారా వీక్షించడానికి తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలోని ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ముఖ్యమైన నిర్ణయాలను ఈ కార్యక్రమంలో వెల్లడించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ , మరియు విశిష్ట అతిథులలో ఆంధ్రప్రదేశ్ హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్ పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల ఆటో డ్రైవర్లు, అధికారులు, సమాజ సేవా ప్రతినిధులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

డా. హరిప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వం కేవలం అభివృద్ధి మాత్రమే కాక, సంక్షేమాన్ని కూడా ప్రధానంగా తీసుకుంటుందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా కొనసాగినపుడు రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళు తుందని, ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికోణమని వివరించారు. మహిళల కోసం శ్రీశక్తి పథకం కింద ఉచిత బస్ సేవలు అందిస్తున్నట్లు, ఆటో డ్రైవర్ల ఆదాయం తగ్గవచ్చనే ఆలోచనను దృష్టిలో పెట్టుకొని, దసరా కానుకగా రూ. 15,000 ఆర్థిక సహాయం ప్రకటించబడిందని హర్షంగా తెలిపారు. ఇది గత ప్రభుత్వంలో ఇచ్చిన రూ. 10,000 కంటే ఎక్కువగా, ఆటో డ్రైవర్లకు మరింత ఉపశమనం కల్పిస్తుంది. రాష్ట్ర అభివృద్ధిలో యువత, విద్యార్థుల పాత్ర కీలకమని, ఎన్డిఎ నాయకత్వానికి మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి అభివృద్ధికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, యువత మరియు పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , గతంలో హైదరాబాద్ను ప్రపంచస్థాయికి తీసుకెళ్ళినట్లే, ఇప్పుడు అమరావతిని కూడా అంతే స్థాయికి తీసుకెళ్ళేందుకు దృఢమైన అడుగులు వేస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, గిరిజన మరియు పల్లె ప్రాంతాలను పట్టణ స్థాయికి తీర్చిదిద్ది, అక్కడి ప్రజలకు సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారు. అలాగే, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, ఉన్నత విద్యా ప్రమాణాలను అందించడమే కాక, కొత్త పరిశ్రమలను ఆహ్వానించి యువతకు ఉపాధి అవకాశాలను పెంచే దిశగా ముందడుగు వేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ఆటో డ్రైవర్ల సంక్షేమంపై ప్రభుత్వం తీసుకుంటున్న కీలక నిర్ణయాలు, ఆర్థిక సాయం, ఉచిత బస్ సేవలు, మరియు రాష్ట్రాభివృద్ధిలో వారి భాగస్వామ్యం ప్రజలకు స్పష్టంగా అర్థమయ్యేలా చెప్పారు. ఈ కార్యక్రమంలో తిరుపతి శాసనసభ్యులు ఆరాణి శ్రీనివాసులు గారు, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ , తిరుపతి మునిసిపల్ కమిషనర్ మౌర్య, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, మరియు ఎన్డిఎ కూటమి నాయకులు పాల్గొన్నారు. వారి ప్రాతినిధ్యం కార్యక్రమానికి గౌరవాన్ని పెంచింది.

# దివి యూనిట్ ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ కు అన్ని విధాల తోడ్పాటునందిస్తాను



**అవనిగడ్డ ఎల్లో సింగం**

దివి యూనిట్ ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ కు అన్ని విధాల తోడ్పాటునందిస్తానని ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు, విక్కుర్తి వీర రాఘవయ్య ఫౌండేషన్ చైర్మన్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పేర్కొన్నారు.అవనిగడ్డలోని దివి యూనిట్ పెన్షనర్స్ బిల్డింగ్ కార్యాలయంలో ఆదివారం అసోసియేషన్ సమావేశాన్ని నిర్వహించారు.దివి యూనిట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం రామకృష్ణ ఆధ్వర్యంలో కార్యదర్శి అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విక్కుర్తి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశ ఉద్దేశాన్ని, సంఘ కార్యక్రమాలను అలాగే పెన్షనర్స్ అసోసియేషన్ కు సమావేశ ఉద్దేశాన్ని, సంఘ కార్యక్రమాలను అలాగే పెన్షనర్స్ అసోసియేషన్ కు విక్కుర్తి శ్రీనివాస్ అందిస్తున్న సహాయ, సహకారాలను అబ్దుల్ అజీజ్ ఈ సందర్భంగా విపులంగా వివరించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకోవడానికి ఉపాధ్యాయులు చేసిన కృషిని వెల్లడించారు.పెన్షనర్స్ సంఘానికి తన పూర్తి అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న తుంగల రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న తుంగల చంద్రశేఖర్, కొమ్మినేని ఉదయకుమార్ లను శ్రీనివాస్ తో పాటు పలువురు సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. అలాగే ఇటీవల పదవీ విరమణ పొందిన ఉద్యోగులు ఎస్.బి.బి.వి ప్రసాద్, మద్ది వెంకటేశ్వరరావు, బి సాంబశివరావు, బూసిరాజు వెంకటేశ్వరరావు, రావి సునీత, కుక్కల రాజేంద్రప్రసాద్, సనకా వెంకటస్వామి, ఎం లక్ష్మీనారాయణ, కే పూర్ణ చంద్ర రావు, టీవీ సుబ్రహ్మణ్యం, పి శేషయ్య లను శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in